విశాలాంధ్ర కృష్ణా జిల్లా

కొమ్మారెడ్డి కిషోర్‌కు అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డు

అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్న కొమ్మారెడ్డి కిషోర్

విశాలాంధ్ర-బంటుమిల్లి : గ్రామీణ ప్రాంతం విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను స్థానిక కొమ్మారెడ్డి హై స్కూల్ అధినేత కొమ్మారెడ్డి కిషోర్ కు డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సెన్సీ అవార్డును అందుకున్నారు. ఈనెల 22వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అబ్దుల్ కలాం జన్మదిన సెలబ్రేషన్స్ పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రదానం చేశారు. దీనిలో భాగంగా ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాలలో 29 మందికి ఈ అవార్డులను అందించారు. దీనిలో గ్రామీణ ప్రాంత విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన కొమ్మారెడ్డి హై స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ కు అబ్దుల్ కలాం ఎక్సెలెన్స్ అవార్డు లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జయప్రకాష్ నారాయణతో పాటు టుడే టీవీ డైరెక్టర్ జే పల్లేశ్వర్ తదితర ప్రముఖులు పాల్గొని అవార్డులను అందించారు.

కరాటేలో కొమ్మారెడ్డి విద్యార్థులకు బంగారు పతకాలు

పతకాలు సాధించిన విద్యార్థులతో కోచ్ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-బంటుమిల్లి: గుంటుపల్లి రైల్వే ఇనిస్టిట్యూట్ వారు విజయవాడలో 8 వ జాతీయ కరాటే పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్న స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కులు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ కరాటే పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 600 మంది విద్యార్థులు పాల్గోన్నారన్నారు .అందులో కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కులు విద్యార్థులు కె చాతుర్య 12 సం ,,కట విభాగంలో గోల్డు మెడల్ ,ఎన్ గీత మాధురి 8 సం ,,కట విభాగంలో సిల్వర్ మెడల్ ,కె ఈక్షిత 10 సం ,,కట విభాగం ,కె హరిబాబు 13 సం ,,కట విభాగం ,సిహెచ్ జెస్సి ప్రియ 11 సం ,, కట విభాగంలో బ్రాంజ్ మెడల్స్ సాధించరాని కిషోర్ తెలిపారు .ఇంతటి ఘనవిజయన్ని సాదించిన విద్యార్థిని ,విద్యార్థులను వీరికి తర్ఫీదునిచ్చిన కోచ్ స్తునం వెంకటేశ్వరరావు ను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ,ఉపాధ్యాయిని ,ఉపాద్యాయులు అబినందనలు తెలిపారు.

మొవ్వలో కోపరేటివ్ బ్యాంక్ పైఅంతస్తు ప్రారంభం

పైఅంతస్తును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్

విశాలాంధ్ర-కూచిపూడి :మొవ్వలోని కోపరేటివ్ బ్యాంకులో లక్షలతో నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని మంగళవారం పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, బ్యాంక్ చైర్మన్ తన్నేరు నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసమే నిర్విరామంగా కృషి చేస్తోందన్నారు. ఎప్పటికప్పుడు రైతులకు చేదోడు వాదోడుగా ఉంటూ రైతు భరోసా కేంద్రాల ద్వారా అనేక సంక్షేమ పథకాలను, సబ్సిడీలపై విత్తనాలను, ఎరువులను అందజేస్తున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. బ్యాంకు చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు నేస్తం కింద ఎకరానికి ఎనిమిది లక్షల రూపాయల చొప్పున తక్కువ వడ్డీతో అందజేస్తున్నామని ఈ రుణాలు రైతుకు గల భూములను బట్టి20 లక్షల రూపాయల వరకు అందించే సౌకర్యం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, మొవ్వసొసైటీ అధ్యక్షుడు తాటినేని లక్ష్మీకాంత్. చినముత్తేవి పిఎసిఎస్ అధ్యక్షునిగానున్న సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కాకర్ల శివకుమార్, సీఈవో ఏ శ్యాం మనోహర్, జీఎం బిఎల్ చంద్రశేఖర రావు, జడ్పీ చైర్మన్ భర్త ఉప్పాల రాము, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, మువ్వ బ్రాంచ్ మేనేజర్ ఏం అశోక్ బాబు, వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, బ్రాంచ్ పరిధిలోని సొసైటీ అధ్యక్షులు, వేతన కార్యదర్శులు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను బ్యాంకు సిబ్బంది ఘనంగా సత్కరించారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌కు మొవ్వ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- కూచిపూడి : కృష్ణాజిల్లా స్థాయిలో త్వరలో జరిగే స్కూల్ గేమ్స్ కు ఎంపికైన విద్యార్థిని విద్యార్థుల వివరాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకట శ్రీధర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. గత నెల ఆఖరిలో ఈ విద్యార్థిని విద్యార్థులు పామర్రు నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొని విజయాన్ని సాధించారని వివరించారు. ఈ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు పిడి .మాదివాడ శ్రీనివాస్ పెరుమాళ్, పి. ఈ. టి.వి. వెంకటేశ్వరరావు లతో పాటు ఉపాధ్యాయ కుటుంబం, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీలు, విద్యార్థి కుటుంబం అభినందించాయి. బాలికల విభాగంలో అండర్ 17 గ్రూప్.కబడ్డీ పోటీలకు సి.హెచ్. జస్వంతి, ఎం. కీర్తన, డి .స్పందన, ఎం జాహ్నవి లు, అందరు 14 విభాగంలో కబడ్డీలో ఎం. అక్షయ, ఎం .భార్గవిలు, అండర్ 17 విభాగంలో ఖోఖోపోటీలకు వి. నవ్యశ్రీ, ఎం. మేఘన కే గీతాంజలి, ఎం జాహ్నవిలు,బాలుర విభాగంలో ఆయా క్రీడా విభాగంలో పాల్గొన్న వేములమడ అఖిల్, బెల్లంకొండ బాజీ బాబు, తాతా రోహిత్, గడ్డం సంతోష్ కుమార్ ఎంపికైనారని హెచ్.ఎం. వివరించారు.

104 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : ప్రభుత్వం అందిస్తున్న వైద్య ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చెర్మాన్ మన్నే సుందరావు అన్నారు. మంగళవారం గన్నవారాం సచివాలయం 2 లో ప్రభుత్వ విద్యా శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచి నిడమర్తి సౌజన్యు ప్రారంభించారు.104 వైద్యులు డా శివ ప్రసాద్ 200 మందికి పరీక్ష చేసి మందులు పంపిణీ చేశారు.ప్రతి నెల రెండు రోజులు వస్తామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ఏ ఎన్ యంలు టి మదవిలత,యం రత్న కుమారి సిహెచ్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగంతోనే ఆంధ్రరాష్ట్ర అవతరణ

పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర, మచిలీపట్నం: పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కలెక్టరేట్‌లోని తెలుగుతల్లి విగ్రహానికి అధికారులతో కలసి పూలమాలలు వేశారు. అనంతరం జిల్లాపరిషత్ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు త్యాగాన్ని భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాను అభివృద్ధి, సంక్షేమపథంలో నడిపేందుకు అందరం కలసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, నవరత్నాలు అమలులో భాగంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ నిరుపేదలను ఉన్నతులుగా చేయడానికి కృషి చేస్తుందన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడపడానికి ప్రజాప్రతినిదులు, అధికారులు అందరు సహకరించి కలసి కట్టుగా కృషి చేద్దామన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి గత మూడేళ్ళుగా అర్హులైన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల వరకు వివిధ పథకాల కింద లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. రైతు భరోసా పథకం కింద 3 ఏళ్ళలో రూ.485 కోట్లు రైతులకు అందించినట్లు చెప్పారు. ఈ ఏడాది జిల్లాలో 4.40 లక్షల ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు నూరుశాతం ఈ-క్రాఫ్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. గత నెలలో ముఖ్యమంత్రి అవనిగడ్డ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో 100 గ్రామాల్లో చేపట్టిన రీసర్వే ఈ నెలాఖరుకు పూర్తి కానున్నదని, జిల్లాలో మిగతా గ్రామాలన్నింటిలో రీసర్వే కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలో 94 వేల మందికి పక్కాగృహాలు మంజూరు చేయడంతో పాటు ఇప్పటి వరకు 6వేల గృహాలు పూర్తి చేసి 20వేల గృహాల వరకు బేస్‌మెంట్ స్థాయి పై లెవెల్ స్థాయికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. జిల్లాలో 13712 మందికి టిడ్కో గృహాలు మంజూరు చేశామన్నారు. గుడివాడలో 7వేల టిడ్కో గృహాలు వచ్చే నెలలో ముఖ్యమంత్రి లబ్ధిదారులకు అందించనున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి మానసపుత్రిక ఫ్యామిలీ డాక్టర్ విధానం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అమలు జరగనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీపథకం కింద ఈ ఏడాది జిల్లాలో 50 లక్షల పనిదినాలు కల్పించినట్లు చెప్పారు. నూరుశాతం వేతనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్ఆర్ పింఛన్ కానుక కింద ప్రతి నెల మొదటి తారీఖునే సామాజిక పింఛను పంపిణీ చేస్తున్నా మన్నారు. మంగళవారం ఉద యం 11 గంటల సమయానికే జిల్లాలో 70శాతం పింఛన్లు పంపిణీ చేయగా సాయంత్రా నికి అందరికి పంపిణీ చేస్తామన్నారు. మచిలీపట్నంలో రూ.550 కోట్లతో చేపట్టిన మెడికల్ కళాశాల భవనాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని, వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బందరు పోర్టుకు కోర్టు సమస్యలు తొలగాయని, రూ.3670 కోట్లతో బందరు పోర్టు ప్రాజెక్టు పనులు త్వరలో ముఖ్యమంత్రితో ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తొలుత వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో ఎఎస్పీ ఎస్.వి.రామాంజనేయులు, డీఆర్వో ఎం. వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని వినతి

విశాలాంధ్ర-పెడన: అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించి ఆత్మహత్యలు జరగకుండా కాపాడమని సీపీఐ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పెడన మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారంఎమ్మార్వో పి మధుసూదన రావు కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మోదుముడి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేత అటాచ్మెంట్ చేయబడిన వేల కోట్ల కంపెనీ ఆస్తులను విక్రయించి లేక తనకా పెట్టి లేక ప్రభుత్వమే కొనుగోలు చేసుకొని అగ్రిగోల్డ్ బాధితుల సొమ్ము సత్వరం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన వాగ్దానం ప్రకారం, ఆత్మహత్యలకు, అసహజ మరణాలకు గురైన బాధిత కుటుంబాల వారికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబ సభ్యులు ఆదుకోవాలని ఆయన కోరారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్‌అసోసియేషన్ అధ్యక్షుడు గగన్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు ఆరు మాసాలలో పూర్తి న్యాయం చేకూరుస్తామని కోర్టు విషయం కంపెనీ సంగతి తాను చూసుకుంటానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు పదే పదే ఆయా సభలో పేర్కొని యున్నారనియు, 20 వేల లోపు పైన డిపాజిట్ చేసిన ఖాతాదారులు అందరికీ పూర్తి మొత్తాలనువిడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కార్యదర్శియక్కల. పితాంబరధరరావు, కొసనం వాసు, ఏడుకొండలు, సిరాజ్ సీపీఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

విశాలాంధ్ర - గుడివాడ : పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతో మరెందరు పోరాట ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైందని గుడివాడ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జవ్వాజి గంగరాజు అన్నారు. మంగళవారం గుడివాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వాసవీ చౌక్ నందు ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పట్టణ వైశ్య సంఘం నాయకులు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు తిరువీధి శ్రీరాములు, బొగ్గరపు తిరుపతయ్య, కొనకళ్ళ సీతయ్య మరియు దుడ్డు చిన్న తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఓల్డ్ టౌన్ 2 మున్సిపల్ ప్రైమరీ పాఠశాల నందు శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, వాసవి క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ గాదె మోహన్ బాబు, దేవస్థానం సభ్యులు కంతేటి హరిబాబు, స్కూల్ హెచ్ఎం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర -పమిడిముక్కల: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి మరువలేనిదని మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మాటూరి సాయిబాబు అన్నారు.మంగళవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చక్కా చంద్రశేఖర రావు కబలవాయి ఖాదర్ బాబు టి.ప్రసాద్ పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిత్వం నాదే: రావి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి

విశాలాంధ్ర - గుడివాడ : రానున్న 2024 ఎన్నికల్లో గుడివాడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేదినేనని, గెలిచేది తానేనని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటిష్టంగా ఉన్న టిడిపిలో అనిశ్చితిని సృష్టించేందుకే వైసిపి నేతలు కుటిల యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఓటమి భయంతో గుడివాడ లో వైసిపి రాజకీయ బ్రోకర్లు దుష్ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. వైసీపీ నేతలు చెప్తున్నట్లు గుడివాడకు కొత్త అభ్యర్థి ఎవరు రారని, కొడాలికి బుద్ధి చెప్పేది తానేనని రావి కుండ బద్దలు కొట్టారు. గుడివాడ పేరు ను భ్రష్టు పట్టిస్తూ గత 20 ఏళ్లుగా చేస్తున్న మోసం ఈ సారి చెల్లదని, కోవర్టులను ఇప్పటికే ఇంటికి పంపామన్నారు. ఇకపోతే కొడాలి గ్యాంగ్ కూడ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి వెళ్ళక తపదని రావి జోస్యం చెప్పారు.

గ్రూపు సెలక్షన్ క్యాంపునకు అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విద్యార్థులు

కళాశాల విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల పాలకవర్గం

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల (అటానమస్)కు చెందిన ఐదుగురు ఎన్.సి.సి. కేడెట్స్ గంటా రవి, ఎన్. సుధీర్‌బాబు, ఎన్. ఉదయ భాను, యమ్.డి. ఇబ్రహీం, బొర్రా శ్యామ్ సుందర్‌లు గ్రూపు సెలక్షన్ క్యాంపు గోదావరి ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (జిఐఇటి) రాజమహేంద్ర వరంలో 18 (ఆంధ్రా) బెటాలియన్ ఎన్.సి.సి. వారి ఆధ్వర్యములో జరిగిన క్యాంపుకు వెళ్ళి దిగ్విజయంగా పూర్తిచేసుకోవడం అభినందనీయమని, ఆ ఐదుగురి లో ఒకరు ఎన్. ఉదయభాను గ్రూపు సెలక్షన్ క్యాంపులో ఎంపిక అవ్వడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డా.పి.జె.ఎస్. కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 600 మంది ఎన్.సి.సి. కేడెట్స్ హాజరు అయ్యారని దీనికి తమ విద్యార్థులు వెళ్ళిరావడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.యమ్. శివనాథ్, ఎన్.సి.సి. కేర్‌టేకర్ యమ్.డి. సలీమ్, గౌరవ సలహాదారు డా॥ ఎస్. శంకర్, పి.జి. లైబ్రేరియన్ బి.ఎస్.ఎస్. పద్మజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.సి.సి. కేడెట్స్‌ని అభినందించారు.

దళిత శ్మశాన వాటిక స్థలంపై రాబందుల కన్ను

విశాలాంధ్ర-పెడన : పెడన మండలం ముచ్చట గుంట గ్రామంలో సుమారు వంద సంవత్సరాల స్మశాన వాటిక స్థలాలను ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేస్తుంటే గ్రామస్తులు తిరుగుబాటు చేశారు. పెడన మండలం కొంపల్లి గ్రామ శివారు ముచ్చిలగుంట గ్రామంలో 100 సంవత్సరాలుగా మరుభూమిగా ఉపయోగిస్తున్న స్థలాన్ని ఆక్రమించుకొని రొయ్యల చెరువు తవ్వేందుకు ప్రయత్నించిన బొల్లా సాంబయ్య, రాజులపాటి కృష్ణాలపై పెడన పోలీస్ స్టేషన్లో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.

మున్సిపాలిటీలో బిల్లుల వార్

- బహిరంగంగా తిట్టుకున్న అసిస్టెంట్ కమిషనర్, అకౌంట్స్ ఆఫీసర్
- కిమ్మనకుండా ఉండిపోయిన కమిషనర్
- రణరంగాన్ని తలపించిన కౌన్సిల్ హాల్

విశాలాంధ్ర - గుడివాడ : మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభసాగా సాగింది. బిల్లుల చెల్లింపుల్లో ఇద్దరు అధికారుల మధ్య రేగిన గొడవ తారస్థాయికి చేరింది. సవాళ్ళు ప్రతిసవాళ్ళతో కౌన్సిల్ హాల్ రణరంగాన్ని తలపించింది. బిల్లులు చెల్లిస్తే తన ఉద్యోగానికి ఎసరని ఒకరు, చెల్లించకపోతే సంగతేంటో చూస్తానని ఒకరు ఇలా.... తిట్టుకుంటూ ఉన్నా..వారించాల్సిన తోటి అధికారులు కిమ్మనకుండా ఉన్నారు. మున్సిపల్ కమీషనర్ మాత్రం యధావిధిగా ఫోన్ పట్టుకుని బయటకు వెళ్ళిపోవడం గమనార్హం. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ప్రధానంగా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్, అకౌంట్స్ ఆఫీసర్‌ల మధ్య రేగిన బిల్లుల చెల్లింపు అంశం రగడగా మారింది. లెక్కా జమ లేని బిల్లులు, చేయని, చేయబోయే పనుల బిల్లులను కూడా చెల్లించమని చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతి నెల ఆదే రీతిలో బిల్లులు వస్తున్నాయని, వాటిని ఆమోదిస్తే తన ఉద్యోగానికే ఎసరని, ఆడిట్ అభ్యంతరాలు వస్తే దానికి తానే బాధ్యుడిని అవుతానని, ససేమీరా ఇటువంటి బిల్లులను ఆమోదించనని అకౌంట్స్ ఆఫీసర్ ఖరాఖండిగా తేల్చి చెప్పారు. మున్సిపాల్టీలో ఏకఛత్రాధిపత్యం చేస్తున్న తనను అకౌంట్స్ ఆఫీసర్ ప్రశ్నించడంతో అసిస్టెంట్ కమీషనర్ బిత్తరపోయారు. దీంతో అసిస్టెంట్ కమీషనర్ మున్సిపాల్టీలో తాను చెప్పింది జరగాల్సిందేనని, కాదని ఎవరైనా ఎదిరిస్తే ఏమి చేయాలో తనకు బాగా తెలుసునని హెచ్చరికలు చేశారు. తాను పంపిన బిల్లులను చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేశారు. ఒకస్థాయిలో ఇద్దరు అధికారులు నువ్వెంత అంటే నువ్వెంత అని సవాళ్ళు విసురుకున్నారు. అరుపులు కేకలతో కౌన్సిల్ హాల్ దద్దరిల్లింది. ఒక్కసారిగా జరిగిన ఈ పరిణామంతో అధికారులు, సిబ్బంది అవాక్కయారు. అసలు ఏమి జరుగుతుందో తెలియక తికమకపడ్డారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ కమీషనర్ కిమ్మనకుండా ఉండిపోవడం గమనార్హం. కమీషనర్ మాత్రం యధావిధిగా ఫోన్ చూస్తూ కౌన్సిల్ హాల్ బయటకు వెళ్ళిపోవడంతో సిబ్బంది ఆశ్చర్యపోయారు. అసిస్టెంట్ కమీషనర్ మాజీ మంత్రి షాడోకి స్వయానా బంధువు కావడంతో కమీషనర్ కూడా ఒక్క మాట అనడానికి వెనకాడుతున్నారని కార్యాలయ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. రిటైర్మెంట్‌కు దగ్గరలో ఉండటంతో తనకేమి పట్టనట్టు కమీషనర్ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. జరుగుతున్న రగడకు బిత్తరపోయిన అధికారులు, సిబ్బంది తమ తమ సీట్లలో కూర్చుండిపోయారు. మొదటి నుండే వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న అసిస్టెంట్ కమీషనర్‌పై చర్యలకు మాజీ మంత్రి ధైర్యం చేయడం లేదని కార్యాలయ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

- అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. గగన్

డిప్యూటీ తహసీల్దార్ జె. సౌజన్య కిరణ్మయికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ , ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె గగన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అగ్రిగోల్డు కస్టమర్స్,ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ జె. సౌజన్య కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆయన కోరారు. అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులకు ఆరు మాసాలలో పూర్తి న్యాయం చేకూరుస్తామని, కోర్టు విషయం కంపెనీ సంగతి చూసుకుంటానని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల ముందు పదేపదే ఆయా సభలలో మాట ఇవ్వడం జరిగిందన్నారు. 20 వేలు లోపు బాధితులకు న్యాయం చేకూర్చినందుకు అభినందనలు తెలియజేసుకుంటూ మిగిలిపోయిన బాధితులం కూడ సత్వరం న్యాయం చేయాలని ఆయన కోరారు. సత్వర న్యాయం జరగనిచో గత నెలలో ప్రకాశం జిల్లా కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన నాగ సుబ్బమ్మ లాంటి ఆత్మహత్యలు పునరావృతం అవుతాయని ఆందోళన చెందుతున్నామన్నారు. అగ్రిగోల్డ్ కేసును విచారిస్తున్న ఏలూరు కోర్టులో తరచూ వాయిదాలు పడుతూ కాలయాపన జరుగుతున్న ప్రభుత్వం తరపున న్యాయస్థానంలో ప్రభుత్వ న్యాయవాది చొరవ చేసుకొని సత్వర విచారణ జరుగునట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి విచారింప చేయమని ఆయన కోరారు. 20వేల రూపాయల పైన డిపాజిట్ చేసిన ఖాతా దారులందరికి పూర్తి మొత్తాలను విడుదల చేయాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, తిరుమల శెట్టి ఏడుకొండలు, కే వాసు, పి అశ్విన్, ఆర్.బి పార్థసారథి, వివిన్ లక్ష్మణరావు, సీపీఐ పెడన నియోజవర్గ కార్యదర్శి యక్కల పితాంబరధరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - గూడూరు : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాడు మండలం కేంద్రాలలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గూడూరు మండలం తహసీల్దార్ కార్యాలయం లో సీపీఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు ఆధ్వర్యంలో మండల అగ్రిగోల్డ్ బాధితులు ఎం ఆర్ ఓ బి. విజయ ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి యక్కల. పీతాంబరధరరావు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలు మరిచిపోయారన్నారు. ఇప్పటికైనా బాధితుల గోడు గమనించి ప్రతి బాధితునికి వడ్డీతో సహా డబ్బులు ఇచ్చి పూర్తి న్యాయం జరపాలని కోరుతున్నారు. రూ.20వేల పైనున్న వారికి కూడా వెంటనే డబ్బులు చెల్లించాలని, మరణించిన బాధితులకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అగ్రిగోల్డ్ బాధితులకు సీపీఐ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.గగన్, ఆర్ బి పార్థసారథి, కొసనం .వాసు, పిచ్చుక. బాల శంకర్రావు, తిరుమల శెట్టి. ఏడుకొండలు , అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో విశ్వభారతి విద్యార్థినికి వెండిపతకం

విద్యార్థినీ అభినందిస్తున్న విశ్వభారతి పాఠశాల చైర్మన్ పొట్లూరి

విశాలాంధ్ర - గుడివాడ : అక్టోబరు 30వ తేదీన విజయవాడ లో నిర్వహించిన 'నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్' ఎల్లో బెల్ట్ విభాగంలో విశ్వభారతి ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు 2వ తరగతి చదువుతున్న విద్యార్థినీ జి. కుందన సిల్వర్ మెడల్ ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ మీడియాతో మాట్లాడుతూ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్‌లో కూడా తన ప్రతిభను చాటుతూ బాలికలకు తాను స్ఫూర్తిగా నిలిచిందని ప్రశంశించారు.

కొత్త పన్నులు విధించాలన్న కేంద్రం సూచన దారుణం: ఆర్‌సీపీ

విశాలాంధ్ర - గుడివాడ : సామాన్యులపై కొత్త పన్నులు విధించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వం సూచనలు చేయడం విడ్డూరంగా ఉందని సిపిఎం పట్టణ నాయకులు ఆర్‌సిపి రెడ్డి మండిపడ్డారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు ఉత్పత్తులపై పన్నులు పెంచమని కేంద్ర ప్రభుత్వం ఇటీవల అధికారికంగా సూచనలు జారీ చేయడాన్ని ఖండించారు. ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలతో పేద, మధ్య తరగతి వర్గాలకు రోజు గడవడమే కష్టంగా ఉంటే, అలాంటి సామాన్యులపై కొత్త పన్నులు విధించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వం సూచనలు చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు టి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆర్థిక సాయంతో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ శివారు శివాపురం దళిత వాడకు సంబంధించిన150 మీటర్ల పైబడి రోడ్డుకు ఎన్నారై, చలసాని వాసు ఆర్థిక సహాయముతో మట్టి రోడ్డుకు రబ్బిస్ గుట్టలను పరిచే ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి మంగళవారం తెలిపారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ప్రోక్లైన్ సహాయముతో తనే డ్రైవింగ్ చేస్తూ ఆ గుట్టలను పరిచారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడి గత మూడు సంవత్సరములు దాటినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి దయనీయంగా, అధ్వాన్నంగా తయారయ్యాయని అన్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపేందుకు ఆ గ్రామం పర్యటించినప్పుడు ఆ గ్రామస్తులు తమ పిల్లలు అంగనవాడి కేంద్రమునకు అలాగే పాఠశాలలకు వెళ్లే సమయంలో వర్షం వస్తే మట్టి, బురదలో వెళ్ళవలసి వస్తుందని టిడిపి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన టిడిపి బృందం, ఎన్నారై చలసాని వాసుతో సంప్రదించగా అందుకు వాసు తమ సొంత నిధులు సుమారు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో ఆ రోడ్డు నిర్మాణానికి ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, లీగల్ సెల్ అధ్యక్షుడు గొరిపర్తి రవికుమార్, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, మాజీ జడ్పిటిసి చిలక ఆంజనేయులు, పిఎసిఎస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు కూచిపూడి శ్రీనివాస్, గ్రామ టిడిపి అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, నాయకులు కలపాల కిషోర్,గోగం రామారావు, సజ్జ శివకుమార్, గుండపనేని శ్రీనివాసరావు, నాగదేసి విజయ ప్రకాష్, వానపాముల దాసు, తదితరులు పాల్గొన్నారు.

మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడుగా నీలకంఠం శివ ప్రసాద్ ఎన్నిక

విశాలాంధ్ర - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షులుగా నీలకంఠం శివ ప్రసాద్ తిరిగి రెండోసారి ఎన్నికయ్యారు.యూనియన్ జనరల్ బాడీ సమావేశం స్థానిక బలుసుపాడు రోడ్డులో ఉన్న యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఎ ఐ టి యు సి జగ్గయ్యపేట నియోజక వర్గ కార్యదర్శి పోతు పాక వెంకటేశ్వర్లు, సీపీఐ సీనియర్ నాయకులు భోగ్యం నాగులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత కమిటీ ఎన్నిక జరిగి మూడు సంవత్సరాలు కాల పరిమితి ముగియటంతో నూతన కమిటీ ఎన్నిక పై చర్చించారు. ఈసారి కూడా పాత కమిటీ అధ్యక్షునిగా ఉన్న నీలకంఠం శివ ప్రసాద్ ను తిరిగి నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ కూడా రాబోయే మూడు సంవత్సరాలు అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు తమ సేవలను అందిస్తుంది. ఈ సంధర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో కమిటీ సభ్యులను ఎన్నుకుంటామని తెలిపారు.గత మూడేళ్లుగా కార్మికులకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో కూడా కార్మికుల సమస్యలను శక్తి వంచన లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రసాద్ ను కార్మికులు దుశ్శా లువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మళ్ళ రామారావు, వీర్ల శ్రీను, కర్ల జోజి, చిట్యాల మల్లయ్య, వేముల శ్రీను, బత్తుల బుజ్జి, నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు.

జుజ్జూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ట్రైల్ రన్

విశాలాంధ్ర -వీరులపాడు: ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రాంతాల్లో నిర్వహించే ట్రైల్ రన్ లో భాగంగా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని సచివాలయం నందు మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి వ్యక్తి ఎప్పటికప్పుడు తన ఆరోగ్య స్థితిని తెలుసుకునేలా ఫ్యామిలీ ఫిజీషియన్ పేరిట నర్సుల నుంచి స్పెషలిస్టు డాక్టర్ల వరకు ఎల్లవేళలా వైద్య సదుపాయం, వైద్య సాయం అందుబాటులో ఉండేలా సరి కొత్త వైద్య విధానం తీసుకొస్తున్న నేపథ్యంలో జుజ్జూరు గ్రామం లో ఈ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ స్పందన తెలిపారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా వైద్యాధికారి, మిగిలిన బృందం అల్లూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో వారు సచివాలయాల్లో నెలలో రెండుసార్లు సందర్శిస్తారని ఆమె తెలిపారు.

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - గంపలగూడెం : ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం 103 ఏళ్ళు సందర్భంగా కార్మిక, ఉద్యోగ సంఘాల హక్కుల సాధనకై, మరియు ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తున్నది .ఈ సందర్భం గా తోటమూలలో టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్. నాగేశ్వరావు ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీపీఐ తిరువూరు నియోజకవర్గ సమితి కార్యదర్శి షేక్ .నాగుల మేర, మండల సీపీఐ కార్యదర్శి ఉన్నం. సాంబశివరావు, యూనియన్ అధ్యక్షులు ఎస్. రామాచారి, కార్యదర్శి షేక్. కరీముల్లా, రావుల. సాయి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైరు దొంగతనం

విశాలాంధ్ర -వీరులపాడు: ట్రాన్సుఫర్మర్స్ ధ్వంసం చేసి కాపర్ వైరు దొంగిలించిన ఘటన దొడ్డ దేవరపాడు తోటమూలకు కూతవేటు జరిగినది. వివరాల్లోకి వెళ్తే వీరులపాడు నుండి దొడ్డ దేవరపాడు వెళ్ళు ఆర్ అండ్ బి రహదారి పక్కనే ఉన్న రెండు ట్రాన్సుఫర్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. ధ్వంసం చేసిన ట్రాన్సుఫర్మర్లను అక్కడే వదిలేసి వెళ్లారు. సమా చారం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ సంఘటన స్థలాన్ని పరిశీలించి వీరుల పాడు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినట్లు ఏఈ బి.ఆర్ ప్రసాద్ తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా బాలికల జట్టు

విశాలాంధ్ర -విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 2 నుంచి 4 వరకు విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ చాంపియన్‌షిప్‌కు జిల్లా బాలికల జట్టును కృష్ణాజిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి డి.దయాకరరావు ప్రకటించారు. బాలికల జట్టు : జి.భాగ్యశ్రీ, ఎమ్ఎన్‌వి.సింధూర, ఎస్.సంజన, వి.మనోజ్ఞ, కె.మహితాలక్ష్మి, ఎస్.భువనేశ్వరి, ఇ.విజయలక్ష్మి, పి.అంకిత, సిహెచ్.శ్రీపద్మజ, వై.భవిష్యా, సిహెచ్.నాగశ్రీ, టి.హెమశ్రీ

జిల్లాస్థాయి క్రీడలకు 16మంది ఎంపిక

జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర -విస్సన్నపేట టౌన్: మండలంలోని పుట్రే లలో సోమ, మంగళవారాల్లో జరిగిన స్కూల్‌గేమ్స్‌లో తమ పాఠశాలకు చెందిన 16మంది విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన ట్లు స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జాన్సన్ దేవరాజ్ తెలిపారు. ఈ క్రీడల్లో కబడ్డీ, ఖోఖో, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, పరుగుపందెం తదితర అంశాల్లో ప్రతిభను కనబరిచినట్లు ఆయన వివరించారు. ఎంపికైన విద్యార్థులను, వారికి శిక్షకునిగా వ్యవహరించిన వ్యాయా మోపాధ్యాయుని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

ఇంద్రకీలాద్రి బస్సులకు ఫ్యాన్ల బహూకరణ

విశాలాంధ్ర -విజయవాడ కల్చరల్ : శ్రీ కళాభారతి ప్రస్తుత అధ్యక్షులు, ఆంజనేయ విలాస్ అధినేత శింగంశెట్టి చంద్రశేఖర్ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం బస్సులకు 13 ఫ్యాన్లు బహుకరించారు. మంగళవారం సాయంత్రం పాతబస్తీ ఆంజనేయ విలాస్ ప్రాంగణంలోని శ్రీ కళాభారతి కార్యాలయంలో ఆయన ఈ ఫ్యాన్లను దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ రమాదేవికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ విలాస్,శ్రీ కళాభారతి వ్యవస్థాపకులు తన తండ్రి శింగంశెట్టి పెదబ్రహ్మం పేరిట ఈ ఫ్యాన్ లను అందిస్తున్నానని,తన తండ్రి బీజం వేసిన దాతృత్వగుణాన్ని తాను కొనసాగి స్తున్నానని,ఆయన మాట తనకు శిరోధా ర్యమని,ఆయన మార్గం తనకు మార్గ దర్శకమని అన్నా రు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ ఇంజనీర్ కుటుంబ రావు, తెలుగు కళావాహిని అధ్యక్షులు చింత కాయల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SAMEEM BEGAM** (Old Name) W/o. Mohammed Aslam Ali, R/o. D.No.40-1-101/B, Chandrababu Naidu Colony, Patamata, Vijayawada City-520010, A.P. Have changed my name to **MOHAMMED SAMEEM BEGAM** (New Name). Hereafter my name is known as **MOHAMMED SAMEEM BEGAM.**

సీపీఐ జాతీయ మహాసభల స్ఫూర్తితో

ఉద్యమాలను ఉధృతం చేద్దాం

ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర -మైలవరం: సీపీఐ జాతీయ మహాసభల సందర్భంగా లక్షలాదిమందిలో జరిగిన మహాప్రదర్శన బహిరంగ సభలతో పాటు నాలుగు రోజుల పాటు అత్యంత జయ ప్రదంగా జరిగిన ప్రతినిధులు సభ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సాగించే ఉద్యమాలను పరిస్కారమే అంతిమ లక్ష్యంగా మరింత ఉధృతం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. 24 వ సీపీఐ జాతీయ మహా సభలను జయప్రదం చేసినందులకు గ్రామ గ్రామల్లో పర్యటించి నిర్వహించిన ప్రజాభినందన సభలలో భాగంగా మంగళవారం రాత్రి జి.కొండూరు మండలం లోని చెవుటూరు గ్రామ దళిత వాడ సభలో సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా మహిళా సమైక్య నాయకురాలు శ్రీమతి సీహెచ్ దుర్గాకొటేశ్వరవు, జి కొండూరు మండల సీపీఐ పార్టీ కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ చెవుటూరు గ్రామం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు లారీల్లో విజయవాడ కు తరలివచ్చి ప్రదర్శన, బహిరంగ సభల్లో పాల్గొనటము అభినందనీయము, ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు ఇశ్రాయిల్ , పేతురు, ఆదాం, కొటేసు, ఆదిమ్మ, యేసమ్మ , రతమ్మ,సుబ్బలక్ష్మి, కుమారి తదితరులు నాయకత్వం వహించారు.

అమరజీవి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణాలర్పించిన అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. 67వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్‌లు జాతీయ పతాకాన్ని అవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అమర జీవి పొట్టి శ్రీరాములు, జాతి పిత మహాత్మాగాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి, ఔన్నత్యానికి ప్రతి నిధిగా మొట్టమొదటి సారిగా బాషా ప్రయుక్త రాష్ట్రలకు నాంది పలికి 58 రోజుల పాటు అమరణ నిరాహర దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు అమర జీవిగా నిలిచారన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని బాషా ప్రయుక్త రాష్ట్రల సాధనకు అహర్నిశలు కృషి చేశారన్నారు. తెలుగు వారందరిని ఒకే తాటిపైకి తీసుకు రావాలనే తపనతో ఎంతో మంది మహానీయులు ఉద్యమాలు చేసారని, ఈ మహా యజ్ఞంలో ప్రముఖ గాంధేయవాది పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేశారని గుర్తు చేశారు. ఆ అమరజీవికి నేడు మనమంతా స్మృత్యంజలి ఘటించాలన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు త్యాగ ధనుడు పొట్టి శ్రీరాములు ఘన కీర్తి విరజిల్లుతూనే ఉంటుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రజలకు చేరువ చేసి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపినపుడే త్యాగధనులకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. పాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాల వికేంద్రీకరణ చేపట్టి 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేశారన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో కె.మోహన్‌కుమార్, కలెక్టర్ కార్యాలయం ఏవో ఇంతియాజ్ పాషా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మనోల్లాసభరితం సినీ స్వర పరిమళం

విశాలాంధ్ర- విజయవాడ కల్చరల్ : ప్రణవి మ్యూజికల్ అకాడమీ, కృష్ణ కుమారి అసోసియేట్స్, కృష్ణకుమారి షావుకారు జానకి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కౌతా పూర్ణానందం సత్రం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి మనోల్లాసభరితంగా శ్రోతల మనసులను పరవశింపజేస్తూ సాగింది. కార్యక్రమాన్ని కారుమంచి రాజు నిర్వహించగా వ్యాఖ్యాతగా మాడుగుల రామకృష్ణ వ్యవహరించగా జిలానిఖాన్ పర్యవేక్షించారు. మల్లాది స్వాతి, కొప్పరపు ఉమా బలరాం,వి కామేశ్వరి, బిహెచ్ కామేశ్వరి,రత్నకుమారి,మద్దెల శ్యాంప్రసాద్,డేవిడ్ రాజు,ఆదిరాల జయప్రభు,దానియేల్, కారుమంచి రాజు తదితరులు ఊహలు గుసగుసలాడే, ఏమో ఏమో ఇది,కోవెల ఎరుగని దేవుని, రావాలి రావాలి రమ్మంటే రావాలి, పులకించెను మది పులకించే, చెప్పాలని ఉంది,ఒహో ఒహో పావురమా, ఝుమ్మంది నాదం, తెలిసిందిలే తెలిసిందిలే వంటి ఆణిముత్యాలైన పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు.

సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: విజయవాడ గుణదలలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రిన్సిపాల్ నిర్మలా కుమారి గదిలోని ఏసీ స్టెబిలైజర్‌కి షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒకసారిగా మంటలు చేలరేగాయి. భయాందోళనకు గురైన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు వెంటనే విద్యార్థులను గ్రౌండ్‌లోకి పంపించేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రిన్సిపాల్ గది సీలింగ్‌తో పాటు రూమ్‌లంతా కాలిపోయింది. విద్యార్థులకు మధ్యాహ్నం నుండి ఇంటికి పంపిచేశారు.

సమగ్రాభివృద్ధికి నోచుకొని రాష్ట్రం

విశాలాంధ్ర- విజయవాడ : తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమాలు చేసి శ్రీపొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతో సాధించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పటికీ సమగ్రాభివృద్ధికి నోచుకోలేదని ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు మట్టా జయకర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం వారి సర్వోదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళ వారం విజయవాడలోని స్వాతంత్ర్య సమర యోధుల సంఘం భవనం లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆనాడు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వల్ల సాధించుకు న్నప్పటికి వ్యవసాయానికి పట్టుకొమ్మ అయిన రాష్ట్రం పారిశ్రామిక ీకరణలో నేటికీ సమగ్రాభివృద్ధికి నోచుకోలేదని, తెలంగాణా నుండి విడిపోయినప్పటికీ సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ సమస్య కారణంగా నైపుణ్యం ఉన్న యువత విదేశాలకు వైపు మొగ్గు చూపు తున్నారని అవేదన వ్యక్తం చేశారు. సభకు వరిష్ట పౌరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమూరు బాబూరావు అధ్యక్షత వహించగా కార్యక్ర మంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నాయకులు కోట శివప్రసాద్‌రావు, సర్వోదయ ట్రస్ట్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ చిత్రకారులు రమేష్ తదితరులు ప్రసంగించారు. తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటం వద్ద నూలుదండను వేసి నివాళులు అర్పించారు.

పొట్టి శ్రీరాములు త్యాగనిరతి చిరస్మరణీయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతి చిరస్మరణీయమని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్య క్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి పొట్టి శ్రీరామురులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు పూలమాలవేసి ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత వరకూ పొట్టి శ్రీరాములును స్మరించుకుంటూనే ఉంటుందన్నారు. ఆయన ఆశయాలు తెలుగుజాతి యావత్తుకు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ, వక్కలగడ్డ సర్పంచ్ లు గౌరుముచ్చు ఉమా, వల్లూరి ఉమా, వైఎస్సార్సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు.లంకమ్మ అమ్మవారు. రాజశేఖరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్లు చింతలపూడి బాలు, సింహాద్రి రామనాథబాబు, ఉప సర్పంచ్ గాజుల జయగోపాల్, ఆర్యవైశ్య సంఘం నేతలు గార్లపాటి గోపీ, మానేపల్లి రాజేంద్రప్రసాద్, చలం, కొనకళ్ళ రామ్మోహనరావు. కోడూరు సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

విస్సన్నపేట టౌన్: విస్సన్న పేటలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, ఎంపీడీవో ఎస్.వెంకటరమణలు పొట్టి శ్రీరా ములు చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ఎంపీటీసీ, వార్డుసభ్యులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

అవనిగడ్డ : స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పక్కన గల పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, గౌస్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మండల పరిషత్ అధ్యక్షులు మార్కపూడి. గాంధీ . జడ్పీటీసీ సభ్యురాలు ఉట్ల.నాగమణి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు ఉట్ల. నాగమణి పరిపాలన అధికారి సిద్ధారెడ్డి మరియు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే కే రక్షణ లేదు అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్క రిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఎర్రమల రామచంద్ర రెడ్డి, తిరువూరు ఏఎంసి చైర్మన్ నాగ నర్సిరెడ్డి, వార్డు కౌన్సిలర్ శేఖర్ బాబు, శ్రీనివాసరావు, వెంకట రెడ్డి, సీతారామయ్య, ప్రసాదు, దుర్గారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు .

గంపలగూడెం : గంపలగూడెం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు గాంధీ బొమ్మ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. వైఎస్సార్సిపి నేత కొత్తగుండ్ల నరసింహారావు, గంపలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ కేతినేని సత్యం బాబు, కిరాణా మర్చంట్ అసోసియేషన్ మర్చంట్ అధ్యక్షులు చారు గుండ్ల సుబ్బారావు లు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న సత్యం బాబు పలువురు పాల్గొన్నారు.

ఎల్ఐసీ పాలసీదారుల డిమాండ్ల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) :ఎల్ఐసీ ఏజెంట్లు, పాలసీదారుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేదిశగా తన వంతుగా కృషిచేస్తానని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి హామీ ఇచ్చారు. ఎన్టీఆర్. జిల్లా విజయవాడ నగరంలోని బాలశౌరి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) జోనల్ ప్రెసిడెంట్ భీమిశెట్టి మార్కేండేయులు ఏజెంట్ల, పాలసీదారుల సమస్యలపై ఆయనకు వినతి ప్రతం అందచేసి ఏజెంట్లు, పాలసీదారుల సమస్యల గురించి ఎంపీకి విపులంగా తెలియజేశారు. బాలశౌరి వెంటనే స్పందించి లైఫ్ ఇన్సూరెన్స్, ఆఫ్ ఇండియా చైర్మన్ ఎం.ఆర్.కుమార్తో ఫోన్లో మాట్లాడారు. ఏజెంట్లు వివరించిన సమస్యల గురించి ఒకొక్కటిగా ఆయనతో బాలశౌరి చర్చించారు. ఏజెంట్లు, పాలసీదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్ఐసీ చైర్మన్ ఎం.ఆర్.కుమార్ కూడా సానుకూలంగా స్పందించారు. ఏజెంట్లు, పాలసీదారుల సమస్యలను తాను పార్లమెంట్లో మాట్లాడమే కాకుండా, ఫైనాన్స్ కమిటీ సమస్యలను తాను పార్లమెంట్ లో మాట్లాడమే కాకుండా, ఫైనాన్స్ కమిటీ సమావేశంలో కూడా ఈ అంశాలను తాను లేవనెత్తుతానని జేఏసీ నాయకులకు ఎంపీ బాలశౌరి హామీ ఇచ్చారు. లియాఫీ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షుడు ఎస్.రాంబాబు, కార్యదర్శి ఏ.రవీంద్రరెడ్డి, జోనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు కె.శ్రీనివాసకుమార్, సుందరంతో పాటుగా అన్ని బ్రాంచ్ నాయకులు, ఏజెంట్లు, మహిళా ఏజెంట్లు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించండి

– ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చేవారంతా పేదవారేనని వారందరికీ మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు అన్నారు. తూర్పు నియోజక వర్గంలోని 14వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లతో ఎమ్మెల్యే మంగళవారం పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలో మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సౌకర్యాలు అందించటం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా కేంద్ర ప్ర భుత్వంతో మాట్లాడి టెలి మెడిసిన్ విధానాన్ని ప్రవేశపెట్టి పేదలకు వైద్య పరీక్షలు, రిపోర్టులు తీయించి వైద్య నిపుణులతో సూచనలు, సలహాలు, చికిత్సలు అందించటం జరిగిందని గుర్తు చేశారు. కాని నేడు వైసీపీ అధికారంలో ఇలాంటి వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయన్నారు. సామాన్యులు, పేదలకు వైద్యం అందక అంటురోగాలు, విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డివిజన్ అధ్యక్షులు ఎన్.కిషోర్, కార్పొరేటర్ ఎం.ప్రసాద్, నాయకులు కే.కోటేశ్వరరావు, సాంబయ్య తదిరతులు పాల్గొన్నారు.

రూ.29వేల 200 అపరాధ రుసుం విధించిన మొబైల్ కోర్టు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని సర్కిల్-1 ఏరియాలో నిబంధనలు అతిక్ర మించిన కేసులు నమోదైన వారిపై రూ.29వేల 200 అపరాధ రుసుం విధిస్తూ 3వ ఎంఎం మేజిస్ట్రేట్ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ఈ రోజు సర్కిల్-1 ఏరియా కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా రోడ్లుపై పశువులను కట్టివేయటం, ట్రేడ్ లైసెన్సులు లేనివారు, రోడ్లుపై చెత్త వేసిన వారిని సంబంధిత మున్సిపల్ అధికారులు గుర్తించి 40 కేసులు నమోదు చేశారు. మొబైల్ కోర్ట్ 3వ మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో సర్కిల్-1 కార్యాలయంలో న్యాయమూర్తి యు.రామమోనరావు కేసులను పరిశీలించి నిబంధనలు అతిక్రమించిన వారిపై అపరాద రుసుం విదిస్తూ తీర్పు చెప్పారు. వీటిలో ట్రేడ్ లైసెన్స్ లేనివారికి, పశువులు, ఆవులు రోడ్లపైన కట్టి మలేరియ మధ్యలో కట్టిన వారికి, రోడ్ల పైన చెత్త వేసిన వారిపై అపరాధ రుసుం విధించారు. రోడ్ల పైన కాలువల్లో చెత్త వేయటం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మరోసారి ఈ విధంగా నిబంధనలు అతిక్రమించినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసినచట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అమలు చేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు ప్రతిరోజు ఆయా డివిజన్లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీలు నిర్వహించి విధిగా ప్లాస్టిక్ నిషేదాన్ని అమలుచేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-1 కె.టి.సుధాకర్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్ బాబు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్ శర్మకు వీడ్కోలు.. సన్మానం

కమిషనర్ శర్మ ను సన్మానిస్తున్న చైర్ పర్సన్ కస్తూరి బాయి, కౌన్సిలర్లు

విశాలాంధ్ర - తిరువూరు:తిరువూరు మున్సిపల్ కమిషనర్ కేవి ఎస్ఎన్ శర్మ స్వచ్ఛంద పదవి విరమణ సందర్భంగా స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొని కమిషనర్ సేవలను కొనియాడారు. కమీషనర్ వెంకట సత్యనారాయణ వారి సతీమణి మన్నవ విజయశ్రీ లను చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి, వైస్ చైర్మన్లు వెలుగోటి విజయలక్ష్మీ, గుమ్మ వెంకటేశ్వరి లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కార్యాలయ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌ను పరామర్శించిన కవయిత్రులు



బుద్ధ ప్రసాద్ ను పరామర్శిస్తున్న కవయిత్రులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఇటీవల రైతు సమస్యలపై నిరాహర దీక్ష చేసిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ను జిల్లా రచయితల సంఘం మహిళా విభాగం శాశ్వత సభ్యులు దీవి ఝాన్సీ, సింహాద్రి పద్మ లు మంగళ వారం ఆయన గృహంలో కలసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల బుద్ధప్రసాద్ అమెరికా పర్యటనలో జరిగిన సాహితీ సభల వివరాలను బుద్ధ ప్రసాద్ కవయిత్రులకు వివరించారు. ప్రవాసాంధ్రులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తెలుగు భాష సంస్కృతుల ప్రచారానికి విశేష కృషి జరుగుతోందని, ప్రతి శని, ఆదివారాలలో విధిగా సాహితీ సభలు నిర్వహించటం ద్వారా కవులను ప్రోత్సహిస్తున్నారని ఆయన వెల్లడించారు. అదేస్థాయిలో తెలుగు భాష అభివృద్ధికి డిసెంబర్ 23,24 తేదీలలో విజయవాడ లో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని బుద్ధప్రసాద్ కోరారు.

నాట్య కళాపీఠంలో అమరజీవి వర్ధంతి

విశాలాంధ్ర-కూచిపూడి : అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను మంగళవారం కూచిపూడి లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యకళాపీఠంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళా పీఠం ప్రధానాచార్యులు డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి శ్రీరాములు చిత్రపటానికి, తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు అకుంఠితదీక్ష, పట్టుదల నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, కళాపీఠం పర్యవేక్షకులు పీ. పార్థసారథి, టీచింగ్ అసిస్టెంట్స్ డాక్టర్ వేదాంతం వెంకట దుర్గా భవాని, పసుమర్తి హరినాథ శాస్త్రి, జూనియర్ అసిస్టెంట్ నల్లగుళ్ళవెంకటేశ్వరరావు, గ్రంథాలయ పాలకులువై.వి. ఫణి కుమార్, ఆఫీస్ సబార్డినేట్ సుశీల, సిబ్బంది తెల్లాకులనాగలక్ష్మి, బోలెం వీరబాబు,విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షంలోనే పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర- కూచిపూడి: మొవ్వ మండలంలో కొంతమంది వలంటీర్లు డాక్టర్ వైయస్సార్ పెన్షన్ కానుకలను సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పంపిణీ చేశారు. పెదపూడి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సోమయాజుల శ్రీరామాంజనేయులు పర్యవేక్షణలో సచివాలయ పరిధిలోని పెదపూడి, యద్దనపూడి గ్రామాలలో పలువురు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి పూర్తి చేశారు. లబ్ధిదారులు వేలిముద్ర వేసే పరికరం వాలంటీర్లకు సరిపడా లేకపోవడంతో ఒకరి తర్వాత ఒకరు పంపిణీ చేయాల్సిన పరిస్థితి మండలంలో సంభవించింది. తొలిరోజు పంపిణీ కార్యక్రమం మండలంలో 85 నుంచి 90% వరకు పూర్తి అయినట్టు సమాచారం.

వైసీపీ కాపు నేతలు ఆత్మవిమర్శ చేసుకోండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాజమండ్రి సభలో జగన్ భజన చేసి వచ్చిన వైసీపీ కాపు నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని టీడీపీ కాపు నాయకులు బండే రాఘవ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో రాఘవ మాట్లాడుతూ, జగన్మోహనరెడ్డి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు అప్పుడు వంగవీటి రాధాకృష్ణను వైసీపీలో చేర్చుకుని అన్యాయం చేస్తే, చంద్రబాబు టీడీపీలో చేర్చుకుని ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రంగా హత్య తప్పు కాదన్న వ్యక్తికి జగన్ కాబినెట్ పదవిచ్చారని, రంగా హత్యకు కారకులని రాధాకృష్ణ చెప్పిన వ్యక్తి కుటుంబాన్ని వైసీపీలో చేర్చుకున్నారన్నారు. చంద్రబాబు ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్లు ఈ ప్రభుత్వం తొలగించిందని, వైసీపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే అన్యాయంపై ప్రశ్నించాలని డిమాండ్ చేశారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైమ్: అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన ఘటన మంగళవారం విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం పీ.నైనవరంకు చెందిన తోట సౌజన్య(22) విద్యాధరపురం గుప్తాసెంటర్‌కు సెంటర్‌కు చెందిన సాయి ప్రకాష్‌తో ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. భర్త కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఇంట్లో సౌజన్య అనుమానాస్పదంగా మృతి చెందింది. సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

శాస్త్రోక్తంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్ : శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా జరిగింది. పూర్ణానందంపేట శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి ఆలయంలో స్కంద షష్టి మహోత్సవాల సందర్భంగా కళ్యాణం జరిగింది. 9 మంది దంపతులు కళ్యాణం పీటలపై కూర్చుని కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్ట్ కన్వీనర్,ఆధ్యాత్మికవేత్త వేముల హజరత్తయ్య గుప్త మాట్లాడుతూ కళ్యాణం చేసిన,తిలకించినా సకల పాపాలు తొలగి శుభాలు ప్రాప్తిస్తాయని అన్నారు. భగవంతుని పూజలలో భక్తుల భక్తి పవిత్రతను కలగజేస్తుందని అన్నారు. భక్తులు అసంఖ్యాకంగా పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు. కళ్యాణ,పూజ, హోమాది క్రతువులను గోపి కృష్ణమాచార్యులు,బాబు పంతులు తదితర పండిత వర్గం చేశారు. దేవాలయ కమిటీ కార్యవర్గం పి వి డి ప్రసాద్ తదితర సభ్యులు పర్యవేక్షించారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-కంచికచర్ల : ఆంధ్రరాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు చిరస్మరణీయులని, ఆయన ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పలువురు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద్ద బజార్ లోని పొట్టిశ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు నాయకులు పూల దండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేవరకొండ గురవయ్య, వంగా శ్రీనివాసరావు, నారిశెట్టి శ్రీను, వై సుబ్బయ్య మేస్త్రీ, కోయ సుబ్రహ్మణ్యం, గోగినేని వెంకటేశ్వరరావు, పసుపులేటి రాము, కూనపనేని రవి, గుదే శ్రీధర్, గుండా విశ్వనాదం, సూదుల వెంకటేశ్వరరావులు నివాళులర్పించారు.

వాసవి యువసేన ఆధ్వర్యంలో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కంచికచర్ల పెద్ద బజారులోని మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వాసవి యువసేన అధ్యక్షుడు జూలూరి విశ్వనాథం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఊటుకూరి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం గంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు వేములపల్లి వెంకటరత్నం, పమిడిమర్రి సాయి, గుండా రాము, గుండా వెంకటేశ్వరరావు, గుండా దుర్గారావు, గుండా నాగేశ్వరావు, జల్లా శ్రీను, చందలూరు శ్రీకాంత్, మిరియాల పురుషోత్తం, ఊటుకూరి ప్రసాద్ పలువురు ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనలు విజయవంతం చేయండి

దేవినేని ఉమా

విశాలాంధ్ర-వీరులపాడు: రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని, ఒక్క ఛాన్స్ పేరుతో వైకాపా నాయకులు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఈనెల నాలుగవ తేదీన నందిగామ,జగ్గయ్యపేటలో పర్యటించనున్న ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని కోరుతూ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీనివాస కుమార్ అధ్యక్షతన జుజ్జూరులో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యలు పాల్గొన్నారు. తెదేపా హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమన దిశలో పయనిస్తే, రివర్స్ టెండరింగ్ వైకాపా వచ్చాక పూర్తిగా అధోగతి పాలయిందని ఎద్దేవా చేశారు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడానికి భయపడుతున్నారని, కంపెనీలు పెట్టేందుకు కార్పొరేట్ యాజమాన్యాలకు ప్రభుత్వంపై నమ్మకం లేక ఉన్న కంపెనీలనే తరలించుకుపోయే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈనెల 4న జరిగే కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి తెదేపా సానుభూతిపరులు, కార్యకర్తలు, నాయకులు వేలాదిగా హాజరై తెదేపా సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గురిజాల అజయ్ కుమార్, కాపా రాంబాబు, మల్లెల మాధవరావుతదితరులు పాల్గొన్నారు.

అను మైబేబీలో అరుదైన చికిత్స

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో వుండే పాశ్చాత్య దేశాల్లో సైతం కేవలం 20 శాతం మాత్రమే సక్సెస్ రేటుండే సంక్లిష్టమైన చికిత్సా ప్రక్రియను అకుంఠిత దీక్షతో పూర్తిచేశారు. చిన్నపేగు సక్రమంగా లేకుండా పుట్టినబిడ్డను కంటికి రెప్పలా కాపాడి పసి ప్రాణాన్ని నిలబెట్టిన అను మై బేబీ వైద్యులకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఎనికేపాడులోని అను మై బేబీ హాస్పిటల్లో మంగళవారం జరిగిన సమావేశంలో ప్రముఖ నియోనెటాలజిస్ట్ డాక్టర్ గురుప్రసాద్ మాట్లాడుతూ ఏలూరుకు చెందిన హారిక భవాని 34వ వారంలో సిజేరియన్ ద్వారా మగబిడ్డకు జన్మనిచ్చింది. చిన్నపేగు సక్రమంగా ఏర్పడకుండా పుట్టిన బిడ్డ ప్రాణాలను నిలబెట్టేందుకు అను మై బేబీ వైద్యులు రోజుల తరబడి నిరంతరం శ్రమించారు. చిన్నపేగు లోపంతో పుట్టడంతో, పాలు తాగి జీర్ణించుకోలేని బిడ్డకు అవసరమైన పోషకాలను రక్తనాళాల ద్వారా అందిస్తూ సంరక్షించారు. చిన్నపేగు లోపాన్ని సరిచేసి బిడ్డను బతికించాలనే లక్ష్యంతో మూడు పర్యాయాలు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించారు. అను మై బేబీ వైద్య నిపుణుల కృషి ఫలించి 40 రోజుల సుదీర్ఘ చికిత్స అనంతరం బిడ్డ సాధారణ స్థితికి చేరి తల్లిపాలు తీసుకోగలుగుతోంది' అని వివరించారు. తల్లి ఆరోగ్యాన్ని సంరక్షిస్తూ, సురక్షితంగా సిజేరియన్ చేసిన డాక్టర్ పావని మాణిక్య, అర్ధరాత్రి సమయంలో సైతం అత్యవసర శస్త్రచికిత్స చేసిన ప్రముఖ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్, నిరంతరం పనిచేసే అను మై బేబీ వైద్య సిబ్బంది సహకారంతో ఈ అతి క్లిష్టమైన, అత్యంత అరుదైన చికిత్సను విజయవంతంగా పూర్తిచేయగలిగామని చెప్పారు. ఈ చారిత్రాత్మక చికిత్సను విజయవంతంగా పూర్తిచేసి, పసిబిడ్డ ప్రాణాలను నిలబెట్టేందుకు సహకరించిన దాతలకు డాక్టర్ గురుప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా అందిన సహాయంతో పాటు, అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సైతం ఆర్థిక చేయూతను అందించిందని ఆయన వెల్లడించారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ.. మన దేశ వైద్య చరిత్రలోనే అత్యంత అరుదైన ఘట్టంగా నిలిచిపోయే విజయాన్ని సాధించిన అను మై బేబీ వైద్య నిపుణులు అభినందనీయులని అన్నారు. అంతర్జాతీయ స్థాయి వైద్య సదుపాయాలు, అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, అంకితభావంతో పనిచేసే వైద్య సిబ్బంది సమిష్టి కృషితో ప్రసూతి, నవజాత శిశు వైద్య సేవలు, చిన్నపిల్లల వైద్య సేవల్లో అగ్రగామిగా అను మై బేబీ నిలుస్తోందని డాక్టర్ రమేష్ తెలియజేశారు. ఈ సమావేశంలో అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీదేవి, డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ పావని మాణిక్య, డాక్టర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుల రాజకీయాలు మానుకోండి.. రాబోయేది జనసేన పార్టీనే : జనసైనికులు

మాట్లాడుతున్న జనసేన నాయకులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాబోయేది జనసేన పార్టీనే అని, వైసిపి కుల రాజకీయాలు మానుకోవాలని జన సైనికులు హితవు పలికారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమే కాక, కాపులు మా పార్టీయే నంటు కులం మధ్య చిచ్చు పెట్టడం వైసిపికే చెల్లిందనిఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరంలో వైసీపీ కాపు నేతలు నిర్వహించిన సమావేశాన్ని జనసేన నాయకులు తప్పు పట్టారు. నిరంతరం వంగవీటి మోహన రంగా హత్యను ప్రస్తావించే వైసిపి నాయకులు తొలుత రంగా హత్యతో ప్రత్యక్ష సంబంధం ఉన్న కుటుంబాన్ని వైసిపి నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హత్యకు జగన్మోహన్ రెడ్డికి సంబంధం ఉంది అని ప్రస్తావించిన బొత్స సత్యనారాయణను పార్టీలో చేర్చుకోవడమే కాకుండా ఆయనకి మంత్రి పదవి ఇచ్చి గౌరవించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని అన్నారు. రానున్నది జనసేన పార్టీ యేఅని మచ్చలేని నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు,జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, అవనిగడ్డ, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, చోడగం విమలకృష్ణ,సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, ఉపాధ్యక్షులు తుంగల నరేష్, ప్రధాన కార్యదర్శులు కోసూరి అవినాష్, గౌస్ కాటమ, బచ్చు శ్రీహరి,యంపిటీసి బొప్పన భాను,బంద్రెడ్డి మల్లికార్జున్, పంచాయతీ వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ్,భాదర్ల లోకాక్షుడు,అరజా కిరణ్ కాంత్, పంచాయతీ వార్డు సభ్యులు మత్తి శ్రీనివాసరావు,అప్పికట్ల భాస్కర్, రోహిత్, రేపల్లే శ్రీహరి, అశ్వారావుపాలెం పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ యక్కటీ నాగరాజు,బచ్చు మురళి, నియోజకవర్గ ఐటీ కోఆర్డినేటర్ సూదాని నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే : కైలే

విశాలాంధ్ర -పమిడిముక్కల: నవంబర్ 01బీగత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మూడున్నర సంవత్సరాలలో నెరవేర్చాని ఏ ముఖ్యమంత్రి చేయలేదని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు.మంగళవారం వీరంకిలాకు లో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మండలంలోని మెయిన్ రహదారులు గతంలో ఎలా వున్నాయో ఇప్పుడు ఎలా వున్నాయో ప్రజలే చెప్పాలని ఇంకా చెయ్యాల్సిన పనులున్నాయని వాటిని ప్రాధాన్యం ప్రకారం తెస్తామని చెప్పారు.మండలంలో పెన్షన్లు, రుణాలు, గృహాలు ఇచ్చే క్రమంలో పార్టీలకతీతంగా ఇచ్చామని ఇంకా ఎవ్వరైనా ఫలనా పథకం అందలేదంటే పరిశీలిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో యంపిపి కాసాని వేద సుప్రజ వైఎస్ యంపిపి లు కె.మహేష్ సీతారామయ్య యం.మహేష్ జి.వంశి దయాదిత్ అవి వైసిపి నాయకులు యేనుగ మస్తాన్ రావు పి.చంద్రపాల్ యేనుగ వెంకటేశ్వరరావు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తపాలశాఖ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తపాలా శాఖ సేవలు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ పోస్టల్ సీనియర్ సూపరిండెంట్ మల్లాది హరిప్రసాద్ శర్మ అన్నారు. మంగళవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా కాళేశ్వరరావు మార్కెట్ తపాలా కార్యాలయం నుండి ప్రకాశం బ్యారేజీ వరకు సమగ్రత మారథాన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ జనరల్, విజయవాడ రీజనల్ డీయస్‌వీఆర్ మూర్తి మాట్లాడుతూ ఖాతాదారులు తమత డిపాజిట్లను పర్సనల్ వెరిఫికేషన్ చేసుకోవాలని తపాలా శాఖ ప్రత్యేక అవగాహన కల్పిస్తుందన్నారు. ఖాతారుల ఫోన్ నెంబర్లకు ఎటువంటి మెస్సేజ్ రాని పక్షంలో 8500533239ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు జి.సతీష్, సయ్యద్ అన్వర్, సూపరిండెంట్లు ముత్యాల శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరిండెంట్లు పి.వెంకట స్వామి, గోపాల కృష్ణ, శ్రీశర్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మోదుమూడిలో అన్న సమారాధన

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బచ్చు ఆదినారాయణ మాట్లాడుతూ గత కొన్ని వారాలుగా జరుగుతున్న సప్త సప్తాహాలు కార్యక్రమంలో భాగంగా కార్తీక మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం భావించిన 4-6 పాళీ భక్తులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించినట్లు వివరించారు.

చంద్రబాబు రోడ్ షోకు కార్యకర్తలు భారీగా తరలిరావాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఉమా, తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర- కంచికచర్ల : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నందిగామ జగ్గయ్యపేట పర్యటనలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఉమా మాట్లాడుతూ ఈ నెల నాలుగున చంద్రబాబు నందిగామలో పర్యటిస్తారని, ఈ సందర్భంగా నందిగామలో రోడ్ షోతో పాటు గాంధీ సెంటర్లో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నందిగామలో జరిగే బహిరంగ సభ, జాతీయ రహదారిపై జరిగే రోడ్ షోలను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు విస్తృతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలతో పాటు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయని, ధరలు నియంత్రించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. రైతుల పరిస్థితి కడు దయనీయంగా తయారైందని, ఎరువులు విత్తనాలు కూడా సక్రమంగా అందలేదని, ధరలు ఆకాశాన్ని అంటాయని, గిట్టుబాటు ధరలు లేవని ఆరోపించారు. కనీసం మొదటి వారంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, వివిధ రకాల పెన్షన్లు కూడా మొదటి వారంలో ఇవ్వలేని స్థితి రాష్ట్రంలో నెలకొందని ఆరోపించారు. మూడున్నర సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలన లో 5.62లక్షల కోట్ల అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారని ఆరోపించారు. మరో 1800 కోట్లు అప్పు తెచ్చారని, హరితాంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్రప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడంతో పాటు రాష్ట్రాన్ని మత్తులో నింపాడని విమర్శించారు. రాష్ట్రంలో గంజాయిలేని ప్రాంతం లేదంటే అతిశక్తి లేదన్నారు. లక్షల కోట్లు పైగా దోపిడీ చేసి బయట ప్రాంతాలకు ముఖ్యమంత్రి తరలించాడని ఆరోపించారు. పదవి కాంక్ష ఉన్న జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించి పెద్ద తప్పు చేశానని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న అవినీతి, ప్రజా సమస్యలు, నిత్యవసర ధరల పెరుగుదల, రైతుల వివిధ వర్గాల ప్రజల కడుదయనీయ స్థితిని ప్రజలకు వివరించేందుకు చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి వస్తున్నారని, చంద్రబాబు రోడ్ షోలను బహిరంగ సభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త, నాయకులు , అభిమానులు తరలిరావాలని పిలుపుచ్చారు. వ నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలన పై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు బాదుడే బాధ్యుడు కార్యక్రమములో భాగంగా నందిగామ చేస్తున్న చంద్రబాబు పర్యటన న విజయవంతం చేయాలని కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, సర్పంచ్ మన్నేసాత్విక, పలు గ్రామాల సర్పంచులు వివిధ విభాగాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరుతో రాష్ట్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత జాతికి జాతిపిత మహాత్మాగాంధీ అయితే తెలుగు ప్రజల జాతిపిత పొట్టి శ్రీరాములని గాంధీదేశం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు,నేటి గాంధీ గాంధీ నగరాజన్ ఉద్ఘాటించారు. మంగళవారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గాంధీ నగరాజన్ ఊర్మిళానగర్ లోని గాంధీదేశం ట్రస్టు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విజయవాడ నగర పాలక సంస్థ కార్యాలయం సమీపంలో నూతనంగా ఆవిష్కరించిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నేటి గాంధీ నగరాజన్ మాట్లాడుతూ .తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి మన వారు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎలాంటి స్వపేక్ష లేకుండా తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ తో తన ప్రాణాలు ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములుకి మన వారు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అమరజీవి ఋణం ఎవ్వరూ తీర్చలేనిదని అందుకే ఆయన పేరుతో ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. భవిష్యత్ లో ఆయనకు మించిన గౌరవం ఇంకెవ్వరికి దక్కనంత ప్రాధాన్యత సంతరించుకునేలా పొట్టి శ్రీరాములుకి ప్రత్యేక స్థానం కల్పించాలని గాంధీ నగరాజన్ రాష్ట్ర ప్రభుత్వంని డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు ఒక్క కులానికే పరిమితం కారదని ఆంధ్రుల ఆరాధ్యదైవం కావాలని గాంధీ నగరాజన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధిదేశం సోషల్ వేల్ఫర్ అసోసియేషన్ కీలకమైన బాపతి భారతి, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనకు విరివిగా కార్యకర్తలు తరలి రావాలి

- మాజీ ఎమ్మెల్యే శ్రీ రాం తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : నవంబర్ 4వ తేదీన జగ్గయ్యపేట పట్టణానికి నారా చంద్రబాబు నాయుడు పర్యటన లో భాగంగా పెనుగంచిప్రోలు మండలం నుండి ప్రజలు విరివిగా జగ్గయ్యపేట లో జరుగు రోడ్డు షోకు కు తరలి రావాలిఅన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం. రాజగోపాల్ తాతయ్య పిలుపు నిచ్చారు.పెనుగంచిప్రోలు గ్రామంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సన్నాహక సభ కార్యక్రమంమంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి. మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం ప్రజా ఎత్తి రేక విధానాలకు నిరసనగా రాష్ట్ర తెలుగు దేశం పార్టీ పిలుపు మేర 4వ తేదీ సాయంత్రం జరుగు "బాదుడే బాదుడు " కార్యక్రమం జరుగ నుంది ఈ కార్యక్రమానికి నారా చంద్రబాబు నాయు డు హాజరు అవుతున్నారు కనుక ప్రతి ఒకరు ఈ కార్యక్రమం కు తరలి రావాలియని తెలిపారు. ఈ కార్యక్రమం లో చింతల. సీతారామయ్య. వేగినేటి. గోపాల కృష్ణ మూర్తి. గజ్జి. కృష్ణ మూర్తి. యండ్రపల్లి. విశ్వ నాథం. కొల్లిపాక. బ్రాహ్మం. కాందిమాళ్ళ. హనుమంతు రావు. జె. సుదీర్ బాబు.చుంచు.రమేష్. ఎస్ సి. సెల్. నాయకులు ముళ్లపాటి. రాము. ముళ్లగిరి. రాంబాబు. కనపర్తి. శ్రీను. జాల. శ్రీను. ఎస్ కె ఆజాద్. ఎస్ కె. బాషా తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణపై రైతులకు సూచనలు

విశాలాంధ్ర-గంపలగూడెం : గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు మిరప పంటలో తోట బడి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా మిరపను ఆశించు వేరు కుళ్ళు తెగులు యొక్క నివారణ చర్యలు, సస్య రక్షణ గురించి తిరువూరు ఉద్యానవన శాఖ అధికారి ఎస్ అహ్మద్ రైతులకు పలు సూచనలు సూచించారు. ట్రై కోడిరేమి వీరిడే 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పైరు యొక్క మొదలు లు తడిచే విధంగా స్ప్రే చేయాలి, ఇది వాడిన వారం రోజుల వరకు ఎటువంటి మందులు వేయరాదు. మెటలాక్సిల్ ం మా నుక్కజేబ్(రిడో మిల్ గోల్డ్)2.5 గ్రాములు లీటరు నీటికి కలిపి మొదలు లు తడిచేలా స్ప్రే చేయాలి. సి ఓ సి(బ్లీ టాక్స్) మూడు గ్రాములు వారం తర్వాత ఫాస్ట్ టల్ అల్యూమినియం(అలైట్) ఒక గ్రాము లీటరు నీటికి కలిపి మొదలు లు తడిచే విధంగా స్ప్రే చేయాలి. చిన్న చిన్న కమతాలు గా ఏర్పాటు చేసుకొని నీరు పెట్టుకోవాలి. జొన్నమొక్కజొన్న, సజ్జలతో పంట మార్పిడి చేసుకోవాలి. రసాయనిక ఎరువులు తగ్గించి పశువుల ఎరువులను ఎక్కువగా వాడాలి. డ్రిప్పు సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి అహ్మద్ రైతులకు సూచించారు.

డ్వాక్రా మహిళలకు మొక్కలు పంపిణీ



విశాలాంధ్ర - తిరువూరు: మండలం ఆంజనేయపురం గ్రామంలో డ్వాక్రా మహిళలకు మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్, డీఆర్డీఏ సంయుక్తంగా నర్సరీలో పెంచిన 5000 మొక్కలను సర్పంచ్ మామిడి కుటుంబరావు మహిళలకు అందజేశారు. ఈ మునగాకు మొక్కలు 6 నెలల కాలంలో పెద్దదై కాపుకు వస్తుందని, మునగకాయలు, ఆకులను గర్భిణీలు, బాలింతలు ఆహారంలో ఎక్కువగా తీసుకుంటే బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఏపీవో మున్నీ తెలిపారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా మునగ సాగుతో డ్వాక్రా మహిళలు అదనపు ఆదాయం పొందవచ్చునని సర్పంచ్ మామిడి కుటుంబరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ఎంపీటీసీ సభ్యురాలు మామిడి కోటేశ్వరి, రాంబాబు, ఝాన్సీ, ఏసోబు, వెంకటేశ్వరరావు, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీపీఐ(యూ) పార్టీ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎంసీపీఐ(యూ) పార్టీ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూణం అన్నారు. మంగళవారం విజయవాడ పంజా సెంటర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని ముజఫర్‌పూర్‌లో నవంబర్ 12వతేదీ నుండి 14వతేదీ వరకు జాతీయ మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈమహాసభలో జాతీయ నాయకులు సౌహార్ద్రా సందేశం ఇస్తారని, మోడీ ప్రజావ్యతిరేక విధానాలపై మహాసభల్లో నాయకులు మాట్లాడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శులు షేక్.ఖాదర్‌బాషా, సయ్యద్ సలీం, జిల్లా కమిటీ సభ్యులు కే.బసవయ్య, రాచపూడి బాబురావు, ఎండీ మక్బుల్, ఏఐఎఫ్‌డీవై నాయకులు సుభానీ, కొల్ల శ్రీను, గల్లా శివ తదితరులు పాల్గొన్నారు.